## ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　　తేదీ. 28-07-2024.

## అమ్మవారికి ఆషాడం సారే సమర్పించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.యస్., గారు

ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో ప్రజలు మరియు పోలీసు కుటుంబాలు ఆనందంగా మరియు సుభిక్షంగా వుండాలని ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసుల ఆద్వర్యంలో విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి చీర, సారెను సమర్పించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఈ రోజు అనగా ది.28.07.2024న ముందుగా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆనవాయితీ ప్రకారం రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి విజయవాడ పశ్చిమ డివిజన్ పరిధిలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి మేళ తాళాలతో అంగరంగ వైభవంగా బయలుదేరి శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి దేవస్థానంనకు చేరుకొని అమ్మవారికి ఆషాడం సారె సమర్పిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ.కె.ఎస్. రామారావు మరియు దేవస్థాన అధికారులు ఆషాడం సారే తీసుకు వస్తున్న నగర పోలీస్ కమిషనర్ గారికి సాదరంగా ఆహ్వానం పలికి వేద పండితుల నడుమ సారే సమర్పణ అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ....

ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసుల ఆద్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాడం సారెను సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది. పోలీస్ కుటుంబాలు మరియు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు డి.సి.పి.లు గౌతమి షాలి ఐ.పి.యస్., ఉదయరాణి ఐ.పి.యస్. హరికృష్ణ, చక్రవర్తి, అడిషినల్ డి.సి.పి.లు కృష్ణ మూర్తి నాయుడు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్స్, ఎస్.ఐ.లు సిబ్బంది మరియు పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.